కదలనున్న కుర్చీలు!

- ముస్సిపాలిటీలో ఏళ్లుగా పాతుకుపోయిన అధికారులు, సిబ్బంది
- త్వరలో వారికి స్థానచలనం

మిర్యాలగూడ టౌన్: మిర్యాలగూడ మున్సిపాలిటీలోని కీలకమైన విభాగాల్లో ఏళ్లుగా పాతుకుపోయిన అధికారులు, సిబ్బంది స్థాన చలనానికి రంగం సిద్ధం చేస్తున్నారు. ఒకే సీటులో ఉంటూ విధుల్లో నిర్లక్ష్యం చేస్తున్నారనే ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో ఈ చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది. కాగా.. గతంలో ఇక్కడ పనిచేసి బదిలీపై వెళ్లిన వారిలో కొంతమంది మిర్యాలగూడ మున్సిపాలిటీతో పాటు ఇతర ప్రభుత్వ కార్యాలయాలకు డిప్యూటేషన్‌పై వచ్చిన


మిర్యాలగూడ మున్సిపాలిటీ కార్యాలయం

తరువాత ప్రమోషన్లల్లో కూడా ఇదే స్థానంలో పని చేస్తుండటం చర్చనీయాంశంగా మారింది. వీరిని వెనక్కి పంపి పైరవీలకు చెక్ పెట్టేందుకు ఇప్పటికే ఉన్నతాధికారులు నివేదిక తయారు చేసినట్లు తెలుస్తోంది. ప్రధానంగా ఇంజనీరింగ్, రెవెన్యూ, టౌన్‌ప్లానింగ్, మెప్మా విభాగాలపై ఈ ప్రభావం పడే అవకాశం ఉండవచ్చని సమాచారం.

ప్రజాప్రతినిధుల చుట్టూ అధికారుల ప్రదక్షిణలు..

మిర్యాలగూడ మున్సిపాలిటీలో ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, మెప్మా విభాగాలతో పాటు ఇతర ప్రభుత్వ కార్యాలయాలు ఐసీడీఎస్, ఎంవీఐ, పోలీస్, సీటీఓ, విద్య, సంక్షేమ కార్యాలయాలు, వైద్య శాఖలతో పాటు ఇతర ప్రభుత్వ శాఖల్లో కూడా ఇదే సమస్య నెలకొంది. అయితే ఆయా శాఖల్లో ఏళ్ల తరబడి పని చేస్తున్న ఉద్యోగులను ఇతర ప్రాంతాలకు వెళ్లే విధంగా అధికారులు సమాయత్తమవుతున్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా.. పలువురు ఇక్కడే ఉండేందుకు వారికి అనుకులంగా ఉన్న ప్రజాప్రతినిధులు చుట్టూ తిరుగుతున్నారనే ప్రచారం సాగుతోంది.

కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

- మాజీ ఎమ్మెల్యే యాదగిరిరావు

చింతపల్లి: తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం చింతపల్లి మండల సమావేశం శనివారం మండల కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు మాట్లాడుతూ వ్యవసాయ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా మాదగోని యాదయ్య, అధ్యక్షుడిగా వింజమూరి నర్సింహ, ఉపాధ్యక్షుడిగా వరికుప్పల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా బుచ్చయ్య, సహాయ కార్యదర్శిగా గ్యార పరుశురాం, కోశాధికారిగా శంకర్‌లను



వ్యవసాయ కార్మిక సంఘం సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే యాదగిరిరావు

ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి పోలె వెంకటయ్య, లక్ష్మయ్య, ఇద్ది రాములు, శేఖరాచారి, శ్రీకాంత్, వీరయ్య, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

పట్టభద్రులందరూ ఓటు నమోదు చేసుకోవాలి

మిర్యాలగూడ: నల్లగొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలోని పట్టభద్రులందరూ విధిగా ఓటు హక్కు నమోదు చేసుకోవాలని ఆర్డీఓ కార్యాలయ పరిపాలన అధికారి రాధా కోరారు. శనివారం వారు స్థానిక కార్యాలయంలో మాట్లాడారు. సెప్టెంబర్ 1, 2020 వరకు ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణులైన వారు ఓటు నమోదు చేసుకునేందుకు ఎన్నికల కమిషన్ అవకాశం కల్పించిందన్నారు. గతంలో పట్టభద్రుల ఎన్నికల్లో ఓటరుగా నమోదై ఓటు హక్కు వినియోగించుకున్నా కూడా తిరిగి ఫిబ్రవరి 6లోగా ఆన్‌లైన్‌లో గాని ఆఫ్‌లైన్‌లో ఫారం –18 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

దరఖాస్తు ఫారం అందజేత

మిర్యాలగూడ టౌన్: పట్టభద్రులు విధిగా ఓటు హక్కుకు నమోదు చేసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ కోరారు. శనివారం ఆర్డీఓ కార్యాలయంలో డీఏఓ రాధకు పట్టభద్రుల ఓటు నమోదుకు దరఖాస్తు ఫారాన్ని అందజేసి మాట్లాడారు.

23న మండల సర్వసభ్య సమావేశం

చింతపల్లి: చింతపల్లి మండల సర్వసభ్య సమావేశం ఈనెల 23న స్థానిక ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ రాజు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ముఖ్య అతిథిగా హాజరవుతారని పేర్కొన్నారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు, సమగ్ర సమాచారంతో హాజరుకావాలని కోరారు.

హిందూ ధర్మాన్ని చాటిచెప్పాలి


మాట్లాడుతున్న ఆర్ఎస్ఎస్ సభ్యులు

త్రిపురారం: గ్రామగ్రామాన హిందూ ధర్మం విలువలను చాటి చెప్పాలని బీజేపీ బీసీ కుల సంఘాల జిల్లా అధ్యక్షుడు కిలారి సైదులు అన్నారు. శనివారం ఆయన స్థానికంగా బీజేపీ, ఆర్ఎస్ఎస్ సభ్యులతో కలిసి మాట్లాడారు. ఈ నెల 22 అయోధ్యలో రామ మందిర ప్రారంభోత్సవం సందర్భంగా త్రిపురారం మండల వ్యాప్తంగా గ్రామాల్లో పండుగ జరుపుకోవాలన్నారు. విగ్రహం ప్రతిష్ఠాపన రోజు సాయంత్రం ప్రతి ఇంటిలో ఐదు దీపాలు వెలిగించాలన్నారు. కార్యక్రమంలో జానకి రాంరెడ్డి, మహేష్, పానుగోటి హరీష్, బాల్తి సత్యనారాయణ, నగిరి వేణుగోపాల్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం


ఆర్థికసాయం అందజేస్తున్న నాయకులు

వేములపల్లి: మండలంలోని మొల్కపట్నం గ్రామంలో బొల్లెపల్లి చిన్న మల్లయ్య శనివారం అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న సర్పంచ్ నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి రూ.5వేల ఆర్థికసాయాన్ని బాధిత కుటుంబానికి అందజేశారు. అదేవిధంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పేరెల్లి నగేష్ రూ.5వేలు, కంత మహేశ్వరస్వామిగౌడ్ సంఘం ఆధ్వర్యంలో రూ.10వేలు అందించారు. వారి వెంట ఉప సర్పంచ్ రెమడాల కరుణాకర్, మాజీ సర్పంచ్ పందుల జానకిరాములు, వార్డు మెంబర్లు తదితరులున్నారు.

మృతుడి పిల్లల పేరున నగదు డిపాజిట్


రమేష్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

మిర్యాలగూడ టౌన్: మిర్యాలగూడ మండలం జప్తివీరప్పగూడెనికి చెందిన కుంటిగొర్ల రమేష్ ఇటీవల ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందగా.. శనివారం దశదిన కర్మ నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో మృతుడు రమేష్ పిల్లల పేరున రూ.50వేలను డిపాజిట్ చేశారు. ఈ బాండ్లను బాధిత కుటుంబ సభ్యులకు ఎంపీటీసీ వంకాయలపాటి రత్న కుమారి చేతులమీదుగా అందజేశారు. ఆమె వెంట మాజీ ఎంపీపీ ఎస్కె జిందా, మాజీ సర్పంచ్ వెంకటయ్య, పేలపోలు సైదయ్య, పేలపోలు శ్రీనివాస్, మానం శ్రీనివాస్‌రావు, చిన్న పిచ్చయ్య, యలమందయ్య, శ్రీనివాస్‌రావు, తులారాంసింగ్, నాగుల్‌మీరా, వెంకట్రాములు, సతీష్, గుంజ రాజు, చిలక మోహన్, సైదా, దొంగరి సైదయ్య, గుడిపాటి శివ తదితరులున్నారు.

భూ నిర్వాసితులకు న్యాయం చేయాలి


మాట్లాడుతున్న సీపీఎం నాయకులు

మిర్యాలగూడ: దామరచర్ల మండలం వీర్లపాలెంలో నిర్మించిన యాదాద్రి పవర్ ప్లాంట్ భూనిర్వాసితులకు న్యాయం చేయాలని దామరచర్ల సీపీఎం మండల కార్యదర్శి మాలోతు వినోద్‌నాయక్ డిమాండ్ చేశారు. శనివారం దామరచర్ల పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రూ.వేల కోట్లతో నిర్మాణం చేపట్టగా అప్పటి ప్రభుత్వంలోని పార్టీ నాయకులు, అధికారులు కుమ్మక్కై కోట్లాది రూపాయల కుంభకోణం చేశారని ఆరోపించారు. ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా రోజురోజుకు పవర్‌ప్లాంట్ వ్యయం పెరుగుతుందన్నారు. ప్లాంట్ నిర్మాణంలో భూములు కోల్పోయిన నిజమైన లబ్ధిదారులకు నేటికి పూర్తి స్థాయిలో నష్ట పరిహారం అందలేదని, కానీ అధికారులు మాత్రం 80–90 శాతం వరకు పరిహారం అందించినట్లు తప్పుడు సమాచారం ఇస్తున్నారని తెలిపారు. భూములు కోల్పోయిన వారికి ప్లాంట్‌లో ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. నూతన ప్రభుత్వం పవర్‌ప్లాంట్‌లో జరుగుతున్న అక్రమాలను విజిలెన్స్ కమిటీ ద్వారా విచారణ చేయించి అవినీతికి పాల్పడిన దోషులపై చర్యలు తీసుకోవాలన్నారు. పాపానాయక్, ఎర్రనాయక్, కోటిరెడ్డి, దయానంద్, ఖాజామోహిద్దీన్ పాల్గొన్నారు.

క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి

మిర్యాలగూడ టౌన్: క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, స్నేహభావాన్ని పెంపొందిస్తాయని మిర్యాలగూడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, కార్యదర్శి వాకిటి శ్రీనివాస్ అన్నారు. 26న రిపబ్లిక్ డేను పురస్కరించుకుని బార్ అసోసియేషన్ గేమ్స్ సెక్రటరీ కొంక వెంకన్న ఆధ్వర్యంలో న్యాయవాదులు, కోర్టు ఉద్యోగులకు శనివారం క్రీడాపోటీలు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బార్ అసోసియేషన్ సహకారంతో కోర్టు ఆవరణలో మ్యూజికల్ చైర్, టెన్నికాయిట్, 100 మీటర్ల పరుగు పందెం, క్యారమ్స్, చెస్‌తో పాటు క్రికెట్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. విజేతలకు జనవరి 26న న్యాయమూర్తుల ద్వారా బహుమతుల ప్రదానోత్సవం ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో సీనియర్, జూనియర్ న్యాయవాదులు, కోర్టు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.


మిర్యాలగూడ కోర్టు ఆవరణలో క్యారమ్స్ పోటీలు ప్రారంభిస్తున్న శ్రీనివాస్‌రెడ్డి

ఎస్ఎంసీ ఎన్నికల్లో తప్పనిసరిగా పాల్గొనాలి


ఎస్ఎంసీ ఎన్నికల ఓటరు లిస్టును నోటీస్ బోర్డుపై అంటిస్తున్న ఉపాధ్యాయులు

అడవిదేవులపల్లి: ఎస్ఎంసీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కాగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మొల్కచర్ల ప్రాథమికోన్నత పాఠశాలలో తల్లిదండ్రుల ఓటరు లిస్టును పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్‌కె.మహమ్మద్, వడ్త్యా వెంకట్రామ్‌నాయక్‌లు శనివారం నోటీస్ బోర్డుపై అందుబాటులో ఉంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 22, 23 తేదీల్లో అభ్యంతరాల స్వీకరణ, 24న తుది జాబితా ఖరారు చేసి 29న ఎన్నిక నిర్వహించనున్నట్లు తెలిపారు. పాఠశాలలోని ఐదు తరగతుల్లో ప్రతి తరగతి నుంచి ముగ్గురు సభ్యులను ఎంపిక చేస్తారని, అందులో ఇద్దరు మహిళలు తప్పనిసరిగా ఉండాలని పేర్కొన్నారు. ఎన్నికైన సభ్యులు చైర్మన్, వైస్ చైర్మన్లను ఎన్నుకుంటారన్నారు. వీరితోపాటు కమిటీలో ఎక్స్ అఫీషియో సభ్యులుగా స్థానిక వార్డు మెంబర్, అంగన్‌వాడీ టీచర్, ఏఎన్ఎం మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఉంటారని చెప్పారు. ప్రత్యేక ఆహ్వానితులుగా సర్పంచ్ ఉంటారన్నారు. ఎన్నికల్లో తల్లిదండ్రులు తప్పనిసరిగా పాల్గొని, ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జానపాటి పుష్పలత, చింతమల్ల కల్పన, తెజావత్ రత్న తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా నవోదయ ప్రవేశ పరీక్ష

కొండమల్లేపల్లి: పట్టణ కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం నవోదయ ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. పరీక్ష కేంద్రాన్ని దేవరకొండ ఆర్డీఓ శ్రీరాములు పరిశీలించారు. ఏర్పాట్లను చీఫ్ ఎగ్జామినర్ చెరుపల్లి శ్రీనివాసులును అడిగి తెలుసుకున్నారు. 85 మంది విద్యార్థులకు గాను 66 మంది హాజరైనట్లు శ్రీనివాసులు తెలిపారు. అనంతరం చిన్నఅడిశర్లపల్లిలో ఏర్పాటు చేసిన ఓటరు నమోదు కేంద్రాన్ని ఆర్డీఓ పరిశీలించారు.


పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న ఆర్డీఓ

రామమందిర నిర్మాణంతో ప్రజల కల సాకారం


పానగల్ వేంకటేశ్వర దేవాలయం పరిసరాలను శుభ్రం చేస్తున్న నరసింహారెడ్డి తదితరులు

నల్లగొండ టూటౌన్: అయోధ్యలో రామమందిరం నిర్మాణంతో ప్రజల కల సాకారమైందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నూకల నరసింహారెడ్డి అన్నారు. స్వచ్ఛ తీర్థ క్షేత్ర అభియాన్‌లో భాగంగా శనివారం నల్లగొండ మున్సిపాలిటీ పరిధిలోని పానగల్‌లో గల వేంకటేశ్వర దేవాలయంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఆలయ ఆవరణలో చెత్తాచెదారం తొలగించి శుభ్రంగా కడిగారు. అనంతరం మాట్లాడుతూ.. ఈ నెల 22న అయోధ్య రామమందిరం ప్రారంభోత్సవం జరుగనుందని, ఆ రోజు ప్రజలందరు తమ ఇళ్లలో, దేవాలయాల్లో పూజా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ కన్వీనర్ దాయం భూపాల్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు కంకణాల నాగిరెడ్డి, మీడియా ఇన్‌చార్జి పెరిక మునికుమార్, మహేష్, వెంకన్న, శ్రీకాంత్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

వీటీ కాలనీలో..


ప్రధానమంత్రి మోదీ పిలుపు మేరకు నల్లగొండ పట్టణంలోని వీటీ కాలనీలో గల హనుమాన్ దేవాలయం, వివేకానందనగర్‌లో గల శ్రీసీతారామాంజనేయ ఆలయంలో బీజేపీ నాయకులు స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించి ఆలయాలను పరిశుభ్రం చేశారు.

మైనార్టీ గురుకుల పాఠశాలలో అడ్మిషన్లు ప్రారంభం

నల్లగొండ: నల్లగొండలోని ఎస్ఎల్‌బీసీలో గల తెలంగాణ మైనార్టీ బాలుర గురుకుల పాఠశాలలో 1వ తరగతి నుంచి 5వ తరగతుల్లో 2024–25 విద్యాసంవత్సరానికి అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని ప్రిన్సిపాల్ ఎస్. వేణుగోపాల్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మైనార్టీ విద్యార్థులకు మొదటి ప్రాధాన్యత ప్రకారం అడ్మిషన్లు ఇవ్వబడతాయని తెలిపారు. నాన్ మైనార్టీ విద్యార్థులను లాటరీ విధానం ద్వారా ఎంపిక చేస్తామన్నారు. ఫిబ్రవరి 6వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో లేదా ఎస్ఎల్‌బీసీ మైనార్టీ బాలుర గురుకుల పాఠశాలలో దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. వివరాలకు 99899 24972ను సంప్రదించాలని కోరారు.

మద్యం పట్టివేత

కొండమల్లేపల్లి : మండల కేంద్రంలోని నల్లగొండ రోడ్డులో బైపాస్ వద్ద మద్యం విక్రయిస్తున్న బెల్టు దుకాణంపై శనివారం పోలీసులు దాడి చేశారు. సుమారు రూ.22,900 విలువ చేసే మద్యాన్ని పట్టుకున్నారు. దుకాణ నిర్వాహకుడు రమేశ్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వీరబాబు తెలిపారు.


పట్టుబడిన మద్యం

ఆడపిల్లలు అన్ని రంగాల్లో రాణించాలి

- సీడీపీఓ మమత

మిర్యాలగూడ టౌన్: ఆడపిల్లలు అన్ని రంగాల్లో రాణించాలని సీడీపీఓ మమత అన్నారు. శనివారం మిర్యాలగూడ మండలం అన్నారం గ్రామంలోని హైస్కూల్‌లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వరక్ష డే కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. పట్టుదలతో చదివి మంచి మార్కులను సాధించి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. బాల్య వివాహాలను నియంత్రించాలన్నారు. ఆడపిల్లలకు 18 ఏళ్లు, అబ్బాయికి 21 ఏళ్లు నిండిన తరువాతే వివాహం చేయాలన్నారు. ఎవరైనా బాలికలను వేధిస్తే ధైర్యంగా ఎదుర్కోవడంతోపాటు నేరుగా సంబంధిత పోలీస్ స్టేషన్‌కు గాని, 100 నంబరుకు గాని సమాచారం అందించాలని తెలిపారు. సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని పేర్కొన్నారు. కార్యక్రమంలో హైస్కూల్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వడ్డేపల్లి వెంకటేశ్వర్లు, సైదులు, ఉస్మాన్, వెంకట్‌రెడ్డి, జ్యోతి, ఖమున్నీసా, జయమ్మ, వినోద, ఇందిర తదితరులున్నారు.

అవగాహన ర్యాలీ..

మిర్యాలగూడ టౌన్: ఆడపిల్లలను రక్షించుకోవడంతో పాటు చదివించుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సీహెచ్ పద్మ అన్నారు. శనివారం మిర్యాలగూడ పట్టణంలోని సీతారాంపురంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు విజయ, గౌసియా, మెరాజ్, నుజుమా, శబానా, షాహీన్, మినాక్షి, రమాదేవితో పాటు కిశోర బాలికలు తదితరులున్నారు.

ఆడపిల్లల రక్షణ ప్రతిఒక్కరి బాధ్యత

హాలియా: ఆడపిల్లల రక్షణ ప్రతిఒక్క తల్లిదండ్రుల బాధ్యత అని సీడీపీఓ గంధం పద్మావతి అన్నారు. అనుముల ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో


మిర్యాలగూడటౌన్: అన్నారంలో మాట్లాడుతున్న సీడీపీఓ మమత

శనివారం హాలియా పట్టణంలోని బీసీ గురుకుల పాఠశాలలో బేటీ బచావో.. బేటీ పడావో కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆడపిల్లలు చిన్న వయసు నుంచే లక్ష్యం ఏర్పరుచుకుని ముందుకు సాగాలన్నారు. బాల్య వివాహాలు చేయడం నేరమన్నారు. అనంతరం బాలికలకు 100, 181, 1098 హెల్ప్‌లైన్ నంబర్ల వినియోగం, పోక్సో చట్టం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏసీడీపీఓ సువర్ణ, సూపర్‌వైజర్ రమాదేవి, బీసీ గురుకుల ప్రిన్సిపాల్ సంధ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో ముందుండాలి

డిండి: ఆడపిల్లలు అన్ని రంగాల్లో ముందుండాలని



హాలియా: గురుకుల పాఠశాలలో బాలికలకు అవగాహన కల్పిస్తున్న సీడీపీఓ పద్మావతి

తహసీల్దార్ తిరుపతయ్య అన్నారు. శనివారం డిండి మండల కేంద్రంలోని ప్రభుత్వ జెడ్పీ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, కేజీబీవీ ఆవరణలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బేటీ బచావో.. బేటీ పడావో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో లింగ వివక్ష లేకుండా చూడాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా మహిళలకు అందుతున్న సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్ వైజర్ రేణుకారెడ్డి, గ్రామ కార్యదర్శి జంగయ్య, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.


మిర్యాలగూడ టౌన్: సీతారాంపురంలో ర్యాలీ నిర్వహిస్తున్న ఐసీడీఎస్ సిబ్బంది


డిండి: మాట్లాడుతున్న తహసీల్దార్ తిరుపతయ్య

దేవరకొండను జిల్లాగా ప్రకటించాలని వినతి



మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న లాలునాయక్ తదితరులు

దేవరకొండ: దేవరకొండను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని కోరుతూ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కేతావత్ లాలునాయక్ కోరారు. ఈమేరకు శనివారం సచివాలయంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయడం ద్వారా దేవరకొండ మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. మెడికల్ కాలేజీ సైతం అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో వనం చంద్రమౌళి, ముదిగొండ ఎల్లేష్, బాణావత్ రవికుమార్ తదితరులున్నారు.

దాత సహకారంతో సీసీ కెమెరాల ఏర్పాటు

కొండమల్లేపల్లి: కొండమల్లేపల్లి పట్టణ కేంద్రంలోని ఎస్‌వీ ఫుడ్ కోర్ట్ నిర్వాహకుడు అరవింద్ ఆర్థిక సహకారంతో రూ.16వేల విలువ చేసే సీసీ కెమెరాలను నల్లగొండ రోడ్డులోని బైపాస్ వద్ద ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అరవింద్‌ను సీఐ రాఘవేందర్ రెడ్డి, ఎస్ఐ వీరబాబు అభినందించారు.

ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తా


ఆంజనేయ స్వామి విగ్రహ ఏర్పాటు పనులు ప్రారంభిస్తున్న భార్గవ్

మిర్యాలగూడ టౌన్: మున్సిపాలిటీలోని ఆలయాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ అన్నారు. శనివారం మిర్యాలగూడ పట్టణంలోని ఈదులగూడెం జంక్షన్ వద్ద శ్రీ అభయాంజనేస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన నిర్మాణ పనులను మున్సిపల్ చైర్మన్ భార్గవ్ ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ఉదయ్ భాస్కర్, గొంగటి సైదిరెడ్డి, మెరుగు సంజయ్, కందగట్ల అశోక్, కోల నాగరాజు, సుంకిశాల సైదులు తదితరులున్నారు.

ఓటు నమోదుకు దరఖాస్తుల స్వీకరణ


మిర్యాలగూడ పట్టణంలోని బాపూజీనగర్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్న బీఎల్ఓలు

మిర్యాలగూడ టౌన్: రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో శనివారం ఓటరు నమోదు శిబిరాలు ఏర్పాటు చేశారు. మిర్యాలగూడ మున్సిపాలిటీలో శనివారం ఏర్పాటు చేసిన ఓటరు నమోదు శిబిరాలను తహసీల్దార్ హరిబాబు, గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన శిబిరాలను ఆర్ఐలు శ్యాం, బాణావత్ సత్యనారాయణ సందర్శించారు. అనంతరం బీఎల్ఓలతో కలిసి నూతన ఓటరు నమోదు దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ప్రవేశపెట్టిన ఓటరు జాబితా సవరణ 2024లో భాగంగా రెండు రోజుల పాటు ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాలు ఏర్పాటు చేశామని, పట్టణాలతోపాటు, మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద బీఎల్ఓలు ఆదివారం కూడా అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. 18 ఏళ్లు నిండిన యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సద్వినియోగం చేసుకోవాలి

చింతపల్లి: గ్రామాల్లో 18 సంవత్సరాలు నిండిన


చింతపల్లిలో ఓటరు నమోదు కేంద్రాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్

ప్రతిఒక్కరూ ఓటు హక్కుకు నమోదు చేసుకోవాలని తహసీల్దార్ శంషాద్దీన్ కోరారు. ఓటరు నమోదు ప్రక్రియలో భాగంగా శనివారం చింతపల్లి మండలంలోని అన్ని పోలింగ్ బూత్‌లలో ఓటరు నమోదు ప్రక్రియ ప్రారంభించినట్లు తెలిపారు. మండల కేంద్రంలోని 33, 34, 35 బూత్‌ల్లో ఓటరు నమోదు ప్రక్రియ ఆయన పరిశీలించారు. ఆయన వెంట ఐసీడీఎస్ పీడీ కృష్ణవేణి, సీడీపీఓ లావణ్యకుమారి, ఆర్ఐ యాదయ్య, శ్రీనివాస్‌రెడ్డి తదితరులున్నారు.

ఓటు హక్కును నమోదు చేసుకోవాలి

పెద్దఅడిశర్లపల్లి: 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరూ ఓటు హక్కుకు నమోదు చేసుకోవాలని దేవరకొండ ఆర్డీఓ శ్రీరాములు కోరారు. శనివారం పెద్దఅడిశర్లపల్లి మండలంలోని గుడిపల్లి మండల కేంద్రంలో ఉన్న పోలింగ్ బూత్‌లో నిర్వహించిన ఓటరు నమోదు కార్యక్రమాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. ఆయన వెంట తహసీల్దార్ ప్రశాంత్, కార్యదర్శి నవీన్ తదితరులున్నారు.

పాఠశాలల అభివృద్ధికి దాతల సాయం ఎనలేనిది

మిర్యాలగూడ: ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు సహాయ, సహకారాలు అందించడం అభినందనీయమని ఎంఈఓ బాలాజీనాయక్ అన్నారు. శనివారం మిర్యాలగూడ మండలంలోని జప్తివీరప్పగూడెం మండల పరిషత్ పాఠశాలలో పాఠశాల మాజీ అధ్యక్షురాలు పేలపోలు తిరుపతమ్మ ఆర్థిక సాయంతో విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు గరినె సాంబశివరావు, ప్రధానోపాధ్యాయులు అల్లం అనంతరెడ్డి, ఆడోతు చిన్నవెంకన్న, శ్రవణ్, కవిత, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ రాంబాబు, యాదయ్య, పెంటమ్మ, రాణి, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ చేస్తున్న ఎంఈఓ

నంబర్ ప్లేట్ లేని బైక్‌లు సీజ్


పోలీసులు సీజ్ చేసిన బైక్‌లు

హాలియా: మిర్యాలగూడ డీఎస్పీ ఆదేశాల మేరకు హాలియాలో శనివారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. నంబర్ ప్లేట్ లేని 15 బైక్‌లు సీజ్ చేసినట్లు ఎస్ఐ శోభన్‌బాబు తెలిపారు. వాహనదారులు తప్పనిసరిగా తమ వాహనాలకు నంబర్ ప్లేట్లు వేయించుకోవాలని సూచించారు. స్పెషల్ డ్రైవ్‌లో హాలియా సీఐ గాంధీనాయక్, ఎస్ఐ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

అయోధ్య అక్షింతల పంపిణీ

పెద్దవూర: అయోధ్య అక్షింతలను అయోధ్య రామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్టు జిల్లా సభ్యుడు రాయప్రోలు మురళీగురుస్వామి ఆధ్వర్యంలో శనివారం బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు కంకణాల శ్రీధర్‌రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జ్ కంకణాల నివేదితారెడ్డి దంపతులకు మండల కేంద్రంలోని ఆయన నివాసంలో అందించారు. కార్యక్రమంలో గుర్రం ప్రభాకర్‌రెడ్డి, మోహన్‌రావు, నారాయణరెడ్డి పాల్గొన్నారు.


అక్షింతలు పంపిణీ చేస్తున్న నాయకులు